విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వేల : 2.00


## రేణుకా ఎల్లమ్మకు సీఎం పట్టువస్త్రాలు




వికారాబాద్ జిల్లా పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం రేవంత్ మధ్యాహ్నం ఒంటిగంటకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జుపల్లి కృష్ణారావుతో కలిసి హెలికాప్టర్?లో పోలేపల్లికి చేరుకున్నారు.వాళ్లకు ఆలయం వద్ద దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం రేవంత్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం నారాయణపేటకు బయలుదేరి వెళ్లారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు

## క్యూ లైన్లలో చెప్పులు




కరీంనగర్ జిల్లా ఇందుర్తిలో యూరియా కోసం రైతులు చెప్పులతో క్యూ కట్టి ఎదురుచూస్తున్నారు.యూరియా బస్తాల కోసం క్యూలైన్లలో ఉన్న రైతులు గొడవలు పడుతున్నారు. 400 మంది రైతులకు 200 మాత్రమై యూరియా బస్తాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు చాలాసార్లు సమస్యను చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో శివరాత్రికి భక్తుల కోసం 3వేల బస్సులు




మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు రవాణా పరమైన అసౌకర్యం కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.ఈ నెల 26వతేదీన మహా శివరాత్రి కావడంతో ఫిబ్రవరి 24 నుంచి 28వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనుంది.శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 స్పెషల్ సర్వీసు బస్సులను నడపాలని నిర్ణయించినట్లు టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రధాన శివక్షేత్రాలకు...ప్రధానంగా శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు




ఈ నెల 27న జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి సి.సుదర్శన్రెడ్డి తెలిపారు.శుక్రవారం హైదరాబాద్లోని బీఆర్కేభవన్ నుంచి ఎన్నికల సన్నద్ధతపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్రూమ్ల వద్ద భద్రతా, సౌకర్యాలు, వెబ్కాస్టింగ్ ఏర్పాట్లు, మైక్రో అబ్జర్వర్ల నియామకం, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సుల ఓవరాలింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద 24 గంటల భద్రత, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్లు సీఈవోకు వివరించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ, మైక్రో అబ్జర్వర్ శిక్షణ గడువులోగా పూర్తి చేయాలని సీఈవో వారికి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపు సీఈవో లోకేశ్ కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణి, ఈవీఎం ఇన్చార్జి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పోలింగ్ జరిగే జిల్లాల్లో 27న స్పెషల్ క్యాజువల్ లీవ్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 27న ఎన్నికలు జరిగే జిల్లాల్లో ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటిస్తున్నట్టు తెలంగాణ సీఈవో సుదర్శన్రెడ్డి తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాష్ట్ర శాసన మండలి ఎన్నికల కోసం సాధారణ సెలవు దినాన్ని ప్రకటించేందుకు ప్రయివేట్ సంస్థలకు ఎలాంటి నిబంధన లేదని తెలిపారు. ఈ క్రమంలో ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రత్యేక క్యాజువల్ లీవ్ను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయుల నియోజకవర్గాల్లో నమోదిత ఓటర్లుగా ఉన్న తమ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థలను ఆదేశించారు.

## ఛాన్స్ ఇస్తే ప్రైవేట్ టీచర్ల సంక్షేమానికి కృషి చేస్తా




నాకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ల సంక్షేమం కోసం కృషి చేస్తా' అని కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ క్యాండిడేట్ మల్క కొమురయ్య చెప్పారు.ప్రైవేట్ టీచర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లు, లెక్చరర్లతో శుక్రవారం హైదరాబాద్‌లో మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్‌లో పని చేసే టీచర్లు జీవిత బీమా, హెల్త్ కార్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న ప్రైవేట్ టీచర్ల సంక్షేమానికి కృషి చేయాలని చెప్పారు. మహిళా ఉద్యోగులకు 180 రోజులు మెటర్నిటీ లీవ్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు చెల్లించాలని ప్రైవేట్ స్కూల్ టీచర్లు, లెక్చరర్లు చాలా కాలం నుంచి కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.తనకు ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ట్యూషన్ ఫీజులను చెల్లించడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మండిపోతున్న ఎండలు

## మార్చి 1 నుంచి జాగ్రత్త



ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి 1 నుంచి తెలంగాణలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆసిఫాబాద్ పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది.తూర్పు, ఆగ్నేయ గాలుల వలన పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంది. ప్రతి సంవత్సరం ఈ సమయంలో నమోదయ్యే సాధారణ ఉష్ణోగ్రతల కంటే మూడు నాలుగు డిగ్రీల మేర ఎక్కువగా ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి.

## రంజాన్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు పట్టణ ముస్లిం కమిటీ వినతి



**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

మార్చి 1 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రమ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసంలో ఆంతర్యం లేకుండా నీటి సరఫరా చేయాలని, ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కమిషనర్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని పట్టణ ముస్లిం కమిటీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ అధ్యక్షుడు నవాబ్ ఖాన్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, మహమ్మద్ బషీర్,ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, సయ్యద్ ఉమర్, కోశాధికారి ముషాహిద్, మొహమ్మద్ సత్తార్,మతపెద్దలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా వేములవాడలోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తున్న నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని యాజమాన్యాన్ని టీచర్స్ ని కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

## మానవ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**-హెచ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య....**

**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

తెలంగాణలో మానవ హక్కుల పై న్యాయవాదులు న్యాయమూర్తులతో పాటు ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అన్నారు. శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ హక్కులపై అవగాహన లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించడానికే మానవ హక్కుల కమిషన్ ఏర్పడిందని, హక్కులను కాలరాసే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మానవ హక్కుల కమిషన్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, లింగాల నారాయణరావు, జి శ్రీనివాస్ ,బొజ్జ నరేష్, సుదర్శన్ ,నాగేంద్రబాబు, జనార్దన్ మహిళ న్యాయవాదులు అన్నపూర్ణ ,సుజాత ఉన్నారు.

## నరేందర్ రెడ్డి కి మద్దతుగా కళాశాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రచారం



**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడలోని వైష్ణవి, ధార్మిక మరియు వివేకానంద జూనియర్ కళాశాల పట్టభద్రులు మరియు అధ్యాపకుల తో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై మెదక్-అదిలాబాద్- కరీంనగర్-నిజామాబాద్ పట్టబద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా అభివృద్ధి పనులు జరిగాయని పట్టభద్రుల కొరకై కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన నరేందర్ రెడ్డిని ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఎలక్షన్లలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ధార్మిక డిగ్రీ కళాశాల చైర్మన్ గుండా శ్రీకాంత్, వైష్ణవి డిగ్రీ కళాశాలల డైరెక్టర్స్ ఓరగంటి విష్ణు ఆరేపల్లి శ్రీనివాస్ మరియు వివేకానంద జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గంలోని ఆశ్రమ పాఠశాలలో పిట్టల్లా రాలి చనిపోతున్న పసి పిల్లలు



**-వారి కుటుంబానికి ముఖ్యమంత్రి పరామర్శ ఎప్పుడు...**

**-విద్యా కమిషన్ ఆకునూరి మురళి ఐఏఎస్ స్పందించడం లేదు ఎందుకు..**

**-తెలంగాణ విద్యా శాఖ మంత్రిని ప్రకటించేది ఇంకెప్పుడు...**

**-భద్రాచలం నియోజకవర్గ బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జ్ జనగం కేశవరావు...**

**వాజేడు పిబ్రవరి 22 మనవార్త**

భాద్రాచలం నియోజకవర్గ బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జి జనగాం కేశవరావు మాట్లాడుతూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆకునూరి మురళి ఐఏఎస్ విద్య కమిషన్ చైర్మన్ కాకముందు ఒకలాగా మాట్లాడారు.ఎలక్షన్లకు ముందు ఒకలాగా మాట్లాడారు.ఎలక్షన్లకు ముందు రాష్ట్రమంతటా తిరిగి ఈ స్కూల్లో ప్రాబ్లం ఉంది ఆ హాస్టల్లో ప్రాబ్లం ఉంది ఆ బడిలో సౌకర్యాలు బాగలేవు అని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారుగా 80 మంది విద్యార్థులు చనిపోతే కనీసం వాళ్ళ తల్లిదండ్రులను పరామర్శించడానికి కూడా వెళ్లలేదు ఆకునూరి మురళి. రేవంత్ రెడ్డి ని కాపాడటం మాత్రమే విద్యా కమిషన్ ఎజెండాన.మొన్నటి వరకు ప్రశ్నించే గొంతుక అని అన్నారు. మరి ఎందుకు ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉంటున్నారు..దాదాపు 8 నెలల నుండి గురుకులాల హాస్టల్లో సిబ్బందిగా పనిచేస్తున్న ఎవరికీ కూడా జీతాలు రావడం లేదు మరి విద్యా కమిషన్ ఏం చేస్తుంది.చాలా చోట్ల 50 శాతం అడ్మిషన్లు కూడా లేవు. 50 శాతం ఖాళీగా ఉన్నాయి.మరి ఏం చేస్తుంది విద్యా కమిషన్. మెనూ చార్జెస్ లేవు.. కాస్మోటిక్ చార్జెస్ లేవు.విద్యా కమిషన్ ఎందుకు వేశారు. ఎందుకు ఆకునూరి మురళి ఐఏఎస్ గొంతు మూగబోయింది.రేవంత్ రెడ్డి ప్రొటెక్షన్ ఫోర్స్ గా మారిందా విద్యా కమిషన్ అసలు ఈ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేనప్పుడు విద్యా కమిషన్ ఏం చేస్తుంది విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుంది.పసి పిల్లలు పిట్టల్లా రాలిపోయి చనిపోతున్నారు అయినా ఒక్కసారి కూడా మా భద్రాచలం నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గాని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గాని,విద్యా కమిషన్ ఆకునూరి మురళి గాని అడుగు పెట్టలేదు.ఒక్కటే జిల్లాలో సుమారు నాలుగు సార్లు విష ఆహారం అయి విద్యార్థులు చనిపోయారు అప్పుడు కూడా నోరు మెదపలేదు, పల్లె పల్లెల్లో తిరగాలి,గుడిసె గుడిసెల్లోకి వెళ్లాలి, ప్రతి బిడ్డ ప్రతి పిల్ల ప్రతి పిల్లోడు నా బిడ్డ అని భావించి మినిస్టర్లు పని చేయాలి అధికారులు పనిచేయాలి,ప్రిన్సిపల్ వార్డెన్లు పనిచేయాలి అప్పుడే తెలంగాణ విద్యలో కొంతైనా మార్పు వస్తుంది జనగం కేశవరావు అన్నారు.

## 8 నెలలు సప్లమెంటరీ జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఇరిగేషన్ లస్కర్ హెల్పర్లు వినతి పత్రాన్ని అందజేశారు



**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ డివిజన్ 1 ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లస్కర్ అండ్ హెల్పర్ ఉద్యోగుల కు ఆగస్టు 10 2023 రోజు నుండి ఉద్యోగాలు నిర్వహిస్తున్నప్పటికీ 8 నేలలు సప్లమెంటరీ జీతాలు రావడంలేదని మా యొక్క కుటుంబాలు ఆర్థికంగా వెనుక పడ్డామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు మేము 12 మందిని ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం నిర్వహిస్తున్నామని గత 8 నెలల సప్లమెంటరీ జీతాలు ప్రభుత్వ నుండి వస్తలేవని అవి పెండింగ్లో పెట్టారని మాకు తగు న్యాయం చేసి జీతాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వ విప్ కు ఉద్యోగులు తమ గోడును చెప్పుకున్నారు చాలా మందిమి నిరుపేదలమని పని చేస్తే గాని పూట గడువని కుటుంబాలు అని తెలిపారు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నామని ఇప్పటికైనా మా జీతాలు ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు తప్పకుండా నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాళ్లకు తెలిపారు ఈ కార్యక్రమంలో బాబు ఎండి మబ్బుల్ శంకరయ్య శ్రీనివాస్ రాజయ్య లక్ష్మయ్య ముంతాజ్ మారుతి రవి ప్రకాష్ విట్టల్ రాజయ్య అమిత్ తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శీలం లింగారెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీపీ..



**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం వట్టెంలా గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శీలం లింగారెడ్డి ని ,ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బారాజు సుధాకర్ రెడ్డి మరియు కార్యవర్గాన్ని మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసె శంకర్ నాయకులు గంగాసాగర్, వినోద్ ,తిరుపతిరెడ్డి, ఆనంద్ మరియు రెడ్డి సంక్షేమ సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ ని సన్మానించిన రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్



**వేములవాడ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్ )**

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యనిర్వాహణ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ ని శనివారం రోజున వేములవాడ లో వేములవాడ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్న చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగని వెంకటేష్, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేత నవీన్ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తాం..



**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు...**

**-రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులు..**

**కరీంనగర్ ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి బిక్కు మల్ల రామ్ సాయి )**

కరీంనగర్ లోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.ఇటీవల నూతనంగా నియామకమైన కరీంనగర్ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు శనివారం కరీంనగర్లో వెలిచాల రాజేందర్ రావు ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారంతా రాజేందర్ రావుకు పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి రావాలని ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులు రాజేందర్ రావు ఆహ్వానించారు. త్వరలోనే ఆలయానికి వస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని రాజేందర్ రావు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచర్ల ప్రసాద్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముత్తోజు రాంకుమార్, సభ్యులు వెగ్గళం రామకృష్ణ, ఎదులాపురం మహేష్, గోగులకొండ నరసింహ చారి, వంగల నవీన్ కుమార్, గోగులకొండ కరుణాకర్, కట్ట జగన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి




**-సతీష్ జక్కుల,టాటా ఏ ఐ ఏ బ్రాంచ్ మేనేజర్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 22 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని, మొర్రేడు బ్రిడ్జి దగ్గర, టాటా ఏఎంసి లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో ఎండాకాలం దృష్ట్యా రోడ్డు మీద పోయే ప్రయాణికులకు, మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన, ముఖ్య అతిథి, జక్కుల సతీష్ పాల్గొని మాట్లాడుతూ,భారతదేశంలో 2047 సంవత్సరం వరకు ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్న ఐ ఆర్ డి ఏ (సెంట్రల్ గవర్నమెంట్ సంస్థ) కి సపోర్ట్ గా టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ మేము సైతం అన్నట్టు సంకల్ప యాత్రను శనివారం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్లో వంద మందితో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను స్లొగన్స్ ఇస్తూ బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. 154 సంవత్సరాల అపార అనుభవం కలిగిన 150 రకాల వ్యాపారాలను నిర్వహిస్తున్న టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ నమ్మకమైన బ్రాండ్ అని అన్నారు. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన సొమ్ములో లైఫ్ ఇన్సూరెన్స్ లో కొంత దాచుకోవాలని దాని ద్వారా కుటుంబానికి భద్రతతో పాటు భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. జీవిత బీమా ఉన్నవారు ధీమాతో ఉండవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగరేణి రిటైర్డ్ జి ఎంలు అందెల ఆనందరావు, శనగ వెంకటేశ్వర్లు,లీడర్లు డి.శివ ప్రసాద్,కనకదుర్గ, బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా ఇంచార్జ్ సంజీవన్, తుంపూరు శివ, దేవరాజు, లక్ష్మణ్, గాయత్రి, కమలరాణి, హరీష్, మనోహర్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి జనసమితి మద్దతు..




**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**

దేశాన్ని అదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి చోద్యం చూస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని ,తెలంగాణ రాష్ట్రంలో భూకబ్జాలకు పాల్పడుతూ కోట్లాది విలువైన భూములను కబ్జా పెట్టేది బిఆర్ఎస్ పార్టీ అని ,ప్రజా సంక్షేమవే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ జన సమితి నాయకులు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల స్రవంతి తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జమ్మికుంట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యతో తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలనే దృఢ సంకల్పంతో సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నరేందర్ రెడ్డి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థిని,విద్యార్థులకు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోనే ముఖ్యమైన వైద్య విద్యలో ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణిలో నిలబెట్టడానికి తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగా భావించి శ్రమించిన నరేందర్ ని ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులను సాధిస్తారని గణేష్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నరేందర్ రెడ్డిని శాసనమండలికి పంపించినట్లయితే పట్టభద్రుల హక్కుల కోసం వినలేని కృషి సలుపుతారని మోరే గణేష్ ఈ సమావేశం ద్వారా పట్టభద్రులకు హామీ ఇచ్చారు. నరేందర్ రెడ్డి గెలుపు ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన మొదలైన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ ని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనను మరింత ముందుకు తీసుకుపోవాలని ఆయన పట్టపద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,యువజన సమితి జిల్లా అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్,యువజన సమితి నాయకులు పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# నిరుపేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాలు చేస్తున్న ఉప్పల వెంకటేష్



**ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ తండ్రి పేరు జంగయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి. మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. ఎలమందరెడ్డి. చిట్టిల యాదయ్య. గ్రామ అధ్యక్షుడు యాదయ్య. జంగయ్య. విజయ్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టం కట్టాలి..



**హుజురాబాద్, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి ):**

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోమున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం 9,11 వార్డులలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా, పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ నమూనాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి క్రమ సంఖ్య 2 వద్ద మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురి సదయ్య, సీనియర్ నాయకులు నరిగే సుమన్, పొనగంటి రవీందర్, రాజ కొమురయ్య, పొనగంటి కుమార్, బిట్ల మోహన్, దేవేంద్ర చారి, యువజన నాయకులు అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అంద చేసిన కల్వకుర్తి మున్సిపల్ మాజి చైర్మన్ ఎడ్మ సత్యం



**ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని పాత బస్తీలో నివాసం ఉంటున్న మహ్మద్ ఆలిం అనారోగ్యం బారిన పడిన విషయం తెలిసి కల్వకుర్తి మున్సిపల్ మాజి చైర్మన్ ఎడ్మ సత్యం ఆయనకు, కుటుంబ సభ్యులను మనో ధైర్యం కల్పించి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎడ్మా సత్యం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఎడ్మ వెంట పిఏపీఎస్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం, కార్మిక నాయకులు సూర్య ప్రకాశ్, వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు పప్పు భాయ్, అఫ్సర్, బలరాం ఖాదర్, హాజీ, సూరి, భగత్ సింగ్, కరోన టీం ఖాదర్, పడకంటి శివ, జాగిర్, తదితరులు పాల్గొన్నారు.

# నోట్ల కట్టలతో వచ్చే వారిని ఓట్లతో ఓడించండి



**-ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 22 (మన వార్తా):** నోట్ల కట్టెలతో వచ్చే వారిని ఓట్లతో ఓడించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణం సిద్ది హొటల్ లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పలు విద్యా సంస్థలను నడుపుతున్న తనకు విద్యావంతుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని, పట్టభద్రుల భవిష్యత్తుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచానన్నారు. ఆయా ప్రైవేటు రంగాలలో విధులు నిర్వహిస్తున్న పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి ఎంపి సురేశ్ శెట్కార్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-విద్యార్థుల సంఖ్యను పెంచి ఉత్తీర్ణతా శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలి..**

**-పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సూచించిన కలెక్టర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాఠశాల హెడ్మాస్టర్ , ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం రోజు బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి ఎంతమంది స్టాఫ్ ఉన్నారు , ఎంతమంది సెలవులో వెళ్ళారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకోని వారికి మంచి భోజనం అందించాలని , మంచి న్యూట్రిషన్ భోజనం పెడితేనే విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు. విద్యార్థులకు గణితం లో టేబుల్స్ బాగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెంచే విధంగా చూడాలని , విద్యార్థులకు డిజిటల్ క్లాసులో మరియు ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని హెడ్మాస్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి , చదివించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్య , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న సిపిఎం జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి...



**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 25న వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం రోజు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీ ల పేరుతో అనేక హామీలు ఇవ్వడం జరిగింది. సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన హామీలను అమలు చేసే దిశగా ప్రయత్నాలు జరపడం లేదు. రైతాంగానికి రైతు భరోసా , ఇందిరమ్మ ఇండ్లు , పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్ , అనేక రకాల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయింపు విషయంలో గుండుసున్నాను మిగిల్చింది. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 25న జరిగే విస్తృత స్థాయి సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటామని బట్టుపల్లి అనురాధ అన్నారు.

# స్వర్ణగిరిలో మూడో రోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు....



**-కల్ప వృక్ష వాహనంపై స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి..**

**-స్వర్ణగిరిలో చతుస్థానార్చన కుంభ హొమాలు..**

**-స్వామివారిని దర్శించుకున్న పీఠాధిపతులు త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మూడవరోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడో రోజు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు ధ్వజా తోరణ పూజా నిర్వహించి యాగశాలలోకి ప్రవేశం చేశారు. అనంతరం చతుస్థానార్చన మూర్తి కుంభ హొమాన్ని నిర్వహించారు. అనంతరం ఇష్టి యాగశాలలో సకల శత్రువు రోగ బాధల నివారణకు నరసింహ ఇష్టి యాగాన్ని నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు స్వామివారి కల్పవృక్ష వాహనంపై కొలువుదీరిన స్వామివారు తిరుమడ వీధులలో విహరిస్తూ భక్తుల కోరికలను అనుగ్రహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా భీమవరం గోవిందా పీఠం పీఠాధిపతులు త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మంగళ శాసనాలను అనుగ్రహించడం జరిగింది. స్వర్ణగిరీశునికి సింహాచలం శ్రీ వరాహ నరసింహస్వామి వారి పట్టు వస్త్రాలను శేషమాల చందనమును సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి నిత్యకాంకర్యములలో భాగంగా శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలై రాత్రి ఏకాంత సేవ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి22(మనవార్త ప్రతినిధి):** బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలైన సంచార జాతుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినారు. సుబేదారి లో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబిసి ల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి కూడా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయిస్తున్నా ఆ కేటాయించిన నిధులు సంచార జాతుల కి ఒక్క పైసా కూడా చేరటం లేదు కాబట్టి సంచార జాతులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటానికి సంచార జాతులకు కూడా ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అభిప్రాయబడినారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వం సంచార జాతుల పక్షాన ఏ ఒక్క నిర్ణయాత్మక చర్య చేపట్టలేదు నిర్ణయం తీసుకోలేదు కాబట్టి సంచార జాతులకి న్యాయం చేసే విధంగా రాబోయే బడ్జెట్ లో సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్ వినయ్ చారి శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**
అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల ను శనివారం పోలీసులు పట్టుకున్నట్లు స్థానిక సిఐ వరంగంటి రవి తెలిపారు. మోత్కులగూడెం చౌరస్తా హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద ఒక ట్రాక్టర్ ను కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద ఒక ట్రాక్టర్ ను పట్టుకొని గంద్రపల్లి గ్రామానికీ చెందిన వీరమనేని శ్రీనివాస్ రావు,వీరమనేని శ్రీధర్ రావు లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# అటవీ శాఖ ప్లాంటేషన్ లో పిచ్చిమొక్కలు





**-మొక్కలకు నీరు అందించక పోవడంతో పెరుగుదల ఆగిపోయిన మొక్కలు...**

**వాజేడు పిబ్రవరి 22 మనవార్త**
పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా వాజేడు ( రేంజ్ ) మండలం చెరుకూరు గ్రామం బీటు ( సెక్షన్ ) పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మారుజాతి ప్లాంటేషన్ 2023 - 2024 సంవత్సరం కంపా స్కింమ్ నిధులతో మొక్కలు నాటారు. 10 ఎకరాలలో ప్లాంటేషన్ లో గుమ్మడి టేకు,వేప, ఉసిరి,మర్రి,సీమాచింత, జిట్రేగి, నేరేడం, వేదంరం, కానుగ, వేంవాలినారా, తెల్లమద్ది,చిందుగా,జిట్రేగిజాతుల మొక్కలు నాటారు. మొక్కలు నాటారు కానీ మొక్కలకు నీరు అందించడం కానీ,మధ్యలో ఉన్న పిచ్చిమొక్కలను తీసివేయడంలో అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.మొక్కలు పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుంది,వర్షాలు కురుస్తాయి.మొక్కలు మానవాళికి చెట్లు ఎంతో అవసరమనీ,మొక్కలకు నీరు అందించాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని,మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత అటవీ శాఖ అధికారులు బాధ్యతగా భావించి మొక్కలు పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల నిరసన ను విజయవంతం చేయండి



**కరీంనగర్, ఫిబ్రవరి22(మనవార్త )**
జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( టిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు. దాంట్లో భాగంగా ఈ నెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలన్నారు. దాడుల నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలన్నారు. మహిళ జర్నలిస్టులకు రాత్రి పూట ప్రత్యేక రవాణా సదుపాయాం కల్పించాలన్నారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించి అందులో నిర్మాణాల కోసం అనుమతులు ఇవ్వాలన్నారు. హుజురాబాద్ లో ఇచ్చిన స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరింపజేసి ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు అందించాలన్నారు. పలు సమస్యలపై చేపట్టే నిరసన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తుద్ధితో పనిచేస్తుంది..




**-రియాజ్,ప్రణవ్...**

**హుజూరాబాద్, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు సామాన్య మానవుని విజయమని,తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో చేయడంలో బీజేపీ టాప్ లో ఉందని,విజయపథంలో ముందున్నం కాబట్టే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పదేళ్ల బీజేపీ,బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని,2014 ఎన్నికల సమయంలో యాడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ మోడీ ప్రభుత్వం 11ఏళ్లలో 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన యాడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని,గతంలో ఉద్యోగుల జీతాల విషయంలో అవస్థలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తారీఖున జీతాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే,బీజేపి వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని,బీజేపి పార్టీ తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయం చేసిందనీ 8 మంది ఎంపీలు ఉన్నా బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని,బీజేపి,బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నాయని అన్నారు. ఫీజ్ రెంబర్స్మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని గుర్తు చేశారు. ట్యూషన్ చెప్పుకునే సాధారణ స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని,పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా,శాసన మండలిలో బలంగా కొట్లాడతరని అన్నారు. ఎమ్మెల్సీ గా గెలిచిన జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ భవన్ నిర్మిస్తానని తెలిపారు. త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షయల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని అన్నారు. రానున్న మూడు నెలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వరమాంత్రికుడు సలీం కు తమిళనాడులో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేత....



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి కొత్వాల్ సాయి ప్రశాంత్)**
సిరిసిల్ల స్వరమాంత్రికుడు ఎండి సలీం కు శనివారం రోజున తమిళ నాడులోని శనివారం రోజున హొసూర్ లో జరిగిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ కల్చరల్ మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను గౌరవ డాక్టరేట్ పురస్కారం అందించారు గత 50 సంవత్సరాలుగా ప్రచార రంగంలో కొనసాగుతూ కల్చరల్ మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఈ డాక్టరేట్ రావడం నా బాధ్యత మరింత పెరిగిందని అనుకుంటున్నాను ఈ పురస్కారం రావడానికి సహకరించిన లంబోదర కల్చరల్ అకాడమీ కళా అశోక్ మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది నా సిరిసిల్ల ప్రజలకు ఇచ్చిన పురస్కారం..

# ఎమ్మెల్సీగా రవీందర్ సింగ్ ను గెలిపించాలి హరిప్రసాద్



**గజ్వేల్ ఫిబ్రవరి 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మెదక్-కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను పట్ట భద్రులు అన్నారు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని బిసి కుల సంఘాల ఐక్యవేదికరాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదికరాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు కోట్ల రూపాయలు సంపాదించారని వారు డబ్బులతో ఓటర్లను మభ్యపెడుతున్నారని వారిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి పట్టభద్రులు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. సర్దార్ రవీందర్ సింగ్ ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ పట్టబద్ధుల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తాడని ఒక్క రూపాయికి పట్టభద్రులందరికీ ఇన్సూరెన్స్ చేసి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తాడని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్, రారోజుల శివ కుమార్, నార్ల అశోక్, పరునంది సంపత్, గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.